



నేటి దినపత్రిక

# సూర్య

19 వ వసంతంలోకి ...

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 04 డిసెంబర్ 2025


## గ్రామీణ రాజకీయాలకు కొత్త సమీకరణలు

# ప్రధాన పార్టీల వ్యూహాలు

## ఉమ్మడి మెదక్ జిల్లా సర్పంచ్ ఎన్నికలు

**మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో....**

తెలంగాణలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా (సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట) అత్యంత కీలక ప్రాంతంగా మారింది. అభివృద్ధి అవకాశాలు, పార్టీ రాజకీయాలు, కుల/వర్గ సమీకరణలుఈ మూడింటి కలయికగా జిల్లాలో సర్పంచ్ పోటీ అత్యంత హాట్‌గా మారింది. రాష్ట్ర రాజకీయాలకు పునాది లాంటి మెదక్, గ్రామీణ ఓటర్ల నిర్ణయంతో తదుపరి రాజకీయ దిశను సూచించే కేంద్రంగా నిలుస్తోంది.




మూడు జిల్లాల రాజకీయ నేపథ్యం

**సంగారెడ్డి.**

.పరిశ్రమలు, ఐటీ పార్కులు, పటాన్ చెరు సంగారెడ్డి పట్టణాభివృద్ధి ప్రభావం గ్రామాల వరకూ విస్తరించింది.గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన పంచాయతీలు, నిధుల వినియోగం ముఖ్య చర్చలుగా మారాయి.పార్టీలు గ్రామస్థాయిలో తమ బలం నిరూపించుకునేందుకు భారీగా శ్రద్ధ పెట్టాయి.

**మెదక్....**

బీఆర్ఎస్ కచ్చితమైన పాత బలం ఉన్న

మిగతా 2 లో..

## అక్రమ మద్యం రైడ్ 23 లీటర్లు స్వాధీనం

2 లో..

## అక్రమ కట్టడాలకు

# ఎన్నికల సీజన్ వరం.....

- ఓ పక్క ఎన్నికల హడావుడి...మరోపక్క అక్రమ నిర్మాణాల జోరు..
- ఎన్నికల రషు... నాయకుల బలం... కొత్త నిర్మాణాలకు ఫుల్ స్పీడ్...
- ఎన్నికలు ఇక్కడ నిర్మాణాల దందా అక్కడ నాయకుల అండ స్పష్టం అవుతుంది..
- పర్మిషన్ గ్రౌండ్ ప్లస్ టు... నిర్మించేది గ్రౌండ్ ప్లస్ ఫైవ్
- ఇంద్రేశం వైపు కన్నెత్తి చూడని జిల్లా యంత్రాంగం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్ 1**

పటాన్ చేరు మండల పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అక్రమ కట్టడాలు నిలువెత్తు గా దర్శనమిస్తున్నవి.టౌన్ ప్లానింగ్ విభాగం చర్యలు తీసుకోవాలంటూ ఇంద్రేశం గ్రామ ప్రజల డిమాండ్. ఎన్నికల బాధ్యతలలో జిల్లా యంత్రాంగం,పూర్తిగా మునిగిపోయిన, అధికారుల దృష్టిని బిల్డర్లు అవకాశంగా మలుచుకుంటున్నారు.అధికారుల బిజీ షెడ్యూల్ కారణంగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు తగ్గిపోవడం నిర్మాణ దందాలకు వేదిక అయింది. అనుమతులు

మిగతా 2 లో..



## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని.

జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం....

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా ,స్వేచ్ఛాయుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి,

మిగతా 2 లో..

## దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

**సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి....**

దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో విజయాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం




మిగతా 2 లో..

## ప్రేమించిన యువకుడు మృతి మనస్థాపంతో

# ఆత్మహత్య చేసుకున్న యువతీ....



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

ప్రేమించిన వాడు అనారోగ్య కారణాలవల్ల మృతి చెందాడు. మనస్థాపంతో యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుకునూరు పల్లి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది ఎస్సై శ్రీనివాస్

మిగతా 2 లో..

# గ్రామీణ రాజకీయాలకు కొత్త సమీకరణలు
# ప్రధాన పార్టీల వ్యూహాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాంతం.అయితే కాంగ్రెస్ ఆధిక్యం పెరుగుతున్న నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.కుల సమీకరణలు, వర్గ పోటీలు చాలా గ్రామాల్లో ట్రైయాంగిల్ ఫైట్ సృష్టిస్తున్నాయి.

**సిద్దిపేట...**

హరీష్ రావు ప్రభావం కారణంగా గ్రామస్థాయి అభివృద్ధి ప్రధాన ప్రచార అంశం.యువత పెద్ద సంఖ్యలో పోటీకి రావడం కొత్త రాజకీయ వాతావరణాన్ని తెచ్చింది.నీటి పథకాలు, ఫ్లోరైడ్ నియంత్రణ, రోడ్డు పనులు ఎన్నికల చర్చలో ప్రధానంగా ఉన్నాయి.

**ప్రధాన పార్టీల వ్యూహాలు**

కాంగ్రెస్..అధికారంలో ఉండటం వల్ల ప్రభుత్వ పథకాల అమలు తమ బలం అంటోంది.యువత, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి అభ్యర్థులను ఎంపిక చేసింది.గ్రామాల్లో పాత గ్రూపులను ఏకం చేయడంలో, విభేదాలను తగ్గించడంలో శ్రద్ధ.

బీఆర్ఎస్..మెదక్ సిద్దిపేట గ్రామాల్లో ఇంకా బలమైన వర్గం.పాత సర్పంచ్లు, సీనియర్ నేతలను మళ్లీ రంగంలోకి దింపి తమ ప్రభావాన్ని నిలబెట్టుకోవడం.నాయకుల వ్యక్తిగత నెట్వర్క్లపై ఆధారపడుతూ పోరాటం.

బీజేపీ...గ్రామాల్లో చిన్న కానీ పెరుగుతున్న సానుభూతి.కేంద్ర పథకాల ప్రచారం బలం.ముఖ్యంగా సంగారెడ్డి పరిసర గ్రామాల్లో పార్టీ ప్రభావం పెరుగుతోంది.

**గ్రామాల్లో ప్రధానంగా చర్చకు వచ్చిన అంశాలు.**

అభివృద్ధి పనులు.శుద్ధ నీరు, సీసీ రోడ్లు,డ్రైనేజీ, పారిశుద్ధ్యం,వీధి లైటింగ్,చెరువుల పునరుద్ధరణ,అన్నీ ప్రజల ముందు నిలిచిన ప్రధాన సమస్యలు.

పద్ధతుల అమలు తీరుపై ప్రజా ఆవశ్యకత..నిధుల వినియోగంలో పారదర్శకత కావాలంటూ గ్రామాలు స్పష్టమైన డిమాండ్ చేస్తున్నారు.ప్రతి పంచాయతీలో "పని చేసిన అభ్యర్థిని మళ్లీ గెలిపిద్దాం" అనే భావన బలపడుతోంది.కుల/వర్గ సమీకరణలు..మెదక్ జిల్లాలో రెడ్డి , ముదిరాజ్, ఎస్సీ, బిసి వర్గాల ఆధారంగా వ్యూహాత్మక పోటీ.సిద్దిపేటలో పాత పంచాయతీ గ్రూపుల మధ్య పోటీ తీవ్రం.సంగారెడ్డిలో పరిశ్రమల ప్రభావంతో మైగ్రేషన్ వల్ల కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడ్డాయి. ప్రజల్లో కనిపిస్తున్న స్పందన..

**పాత సర్పంచ్లపై మిశ్రమ అభిప్రాయం**

పనులు చేసిన వారికి ప్రజాదరణ ఉంది.నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్న చోట తీవ్ర వ్యతిరేకత కూడా ఉంది.

యువత చురుకుదనం..ఎన్నికల ప్రచారంలో వాలంటీర్ లా యువకులు మూడున్నర జిల్లాలలోనూ అత్యంత సక్రియంగా ఉన్నారు.సోషల్ మీడియా ప్రచారం గ్రామస్థాయిలో కూడా ప్రభావం చూపుతోంది.

**స్త్రీల ప్రాధాన్యం..**

మహిళలు సర్పంచ్ పోటీలో ఎక్కువగా కనిపిస్తున్నారు.మహిళా సంఘాలు అభ్యర్థుల ఎంపికలో కీలకంగా ఉన్నాయి.ఈ ఎన్నికల ఫలితాలు భవిష్యత్తుపై ప్రభావం.రాబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల దిశ స్పష్టమవుతుంది.మూడు జిల్లాల్లో ఏ పార్టీకి భవిష్యత్తులో పట్టు ఉందనే సూచనలు వస్తాయి.స్థానిక నాయకత్వం మారితే గ్రామాభివృద్ధి విధానాలు కూడా పూర్తిగా మారే అవకాశం.ఉమ్మడి మెదక్ జిల్లా సర్పంచ్ ఎన్నికలు కేవలం గ్రామ స్థాయిలో జరిగే ఎన్నికలు కాదు అవి రాష్ట్ర రాజకీయాలకు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు, గ్రామాల అభివృద్ధి దిశకు మార్గదర్శకాలు.

# అక్రమ కట్టడాలకు
# ఎన్నికల సీజన్ వరం.....

(మొదటి పేజీ తరువాయి..)

లేకుండా కొత్త నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి.

పంచాయతీ పరిమిషన్లతో పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు, అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారు.బరితెగిస్తున్న బిల్డర్లు... దమ్కీ పేరుతో నిబంధనలు తుంగలో తొక్కుతున్న బిల్డర్లు, ఎక్కడో ఉన్న రాజకీయ నాయకుడి పేరును కవచంగా వాడుకుంటూ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు కళ్ళకు కట్టినట్టు కనబడుతుంది.నిర్మాణ అనుమతులు గోరంతైతే నిర్మించేది కొండంత అన్నట్లు ఇక్కడి అనుమతులు చూస్తే క్లారిటీ వస్తుంది. గ్రామస్తులు మాట్లాడుతూ... పంచాయతీ పరిధిలో జి ప్లస్ టు కే అనుమతులు ఉన్నప్పటికీ, బిల్డర్లు స్టిల్ జి ప్లస్ ఫైవ్ నిర్మాణం చేస్తున్నారు.

**పర్మిషన్ కాపీ ఒకటి, నిర్మించేది మరొకటి, అనే పరిస్థితిపై స్థానికుల్లో ఆగ్రహం.**

సెట్ బ్యాక్ లు హైట్ లిమిట్ ఫైర్ సేఫ్టీ ఏ నిబంధనలు పాటించకుండా అదనపు అంతస్తులు వేస్తున్నారు.ప్లానింగ్ మ్యాప్ లో చూపించింది



ఒకటైతే నిర్మాణం పూర్తిగా వేరేలా ఉండటం అధికారులు గమనించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని అక్రమ కట్టడాలపై కొరడా రులిపించాలని వేడుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికారులే అక్రమార్కులకు వంత పాడుతుండడంతో ఇంద్రేశం గ్రామంలో అక్రమ నిర్మాణాలు పడటం లేదు.భవిష్యత్తులో అన్ని ప్రమాదాలే... ఎత్తయిన నిర్మాణం కారణంగా నీరు ఒత్తిడి, డ్రైనేజీ లోడు, లైట్ సమస్యలు, రోడ్ల సమస్యలు, భవనం చుట్టూ ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించాల్సి ఉంటుంది. అవన్నీ జాంతా నై అంటున్న బిల్డర్లు. ఇంటింటికి బోర్లు వేస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న బిల్డర్ మాఫియా,

# అక్రమ మద్యం రైడ్ 23 లీటర్లు స్వాధీనం

కంది మేజర్ న్యూస్.

ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పి. విజయ్ కుమార్ నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం ప్రత్యేక దాడులు నిర్వహించారు. తన సిబ్బందితో ఇంద్రకరణ్ గ్రామంలో చేసిన దాడిలో భవానీ కిరాణా అండ్ జనరల్ స్టోర్లో అక్రమంగా మద్యం విక్రయం జరుగుతోందని గుర్తించారు.

దుకాణ యజమాని బేగరి శ్యామ్‌రావు వద్ద నుంచి మొత్తం 23 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఏ విధమైన అక్రమ కార్యకలాపాలు, మద్యం విక్రయం, చట్టవిరుద్ధ చర్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని విజయ్ కుమార్ హెచ్చరించారు. చట్టం, శాంతి భద్రత పరిరక్షణ కోసం నిరంతరం ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్దతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదినిమాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికలను స్వేచ్ఛాయుతవాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,దాఖలైన నామినేషన్ల గురించి, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గుర్తించిన సమస్యాత్మక గ్రామపంచాయతీ ఏరియా లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుతవాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ , జెడ్పి సీఈవో జానకి రెడ్డి,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టరేట్లోని ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, అప్పుడే వారు అనుకున్నది సాధించగలుగుతారన్నారు. అన్ని రంగాలలో దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుతు న్నారని పేర్కొన్నారు. దివ్యాంగులు సంతోషంగా సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.జిల్లాలో దివ్యాంగుల పిల్లల కోసం ఐఆర్సి సెంటర్ను ఏర్పాటు చేశామని, అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఎస్హెచ్ఈ ద్వారా పీడబ్ల్యుడి గ్రూప్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని అన్నారు.జిల్లా స్థాయి కమిటీ సమావేశం రెగ్యులర్గా ప్రతి క్వార్టర్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యూఓ కు సూచించారు.అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా క్రీడలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు.అంతకుముందు దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య,సిడిపిఓలు,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రవీణ్, జుబేదా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు,దివ్యాంగులు,పాల్గొన్నారు.

## ప్రేమించిన యువకుడు మృతి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న యువతీ....

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపిన వివరాల ప్రకారం ఆశని శంకర్ తండ్రి మల్లయ్య వృత్తి మేస్త్రి ఒక కొడుకు ఒక కూతురు శ్రావణి (18) ఇంటర్ ప్రస్తుతం కూలి పని చేస్తుంది. దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామం కుమ్మరి మహేష్ సంవత్సరం నుండి ప్రేమించుకున్నారు. కుమ్మరి మహేష్ అనారోగ్యా కారణాలవల్ల మరణించాడు. మనస్థాపంతో శ్రావణి బుధవారం సాయంత్రం సమయంలో ఇంటి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నా కొడుకు బాబు అన్నం తినటానికి ఇంటికి వచ్చి చూడగా చీరతో ఫ్యాన్ కోరు వేసుకుని ఉన్నది. నా భార్య ఇంటికి వెళ్లగా ఇద్దరు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం..

## బాలల బంగారు భవిషత్తును కాపాడుదాం.. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్..



**ఉమ్మడి జిల్లా బ్యూరో**

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల బంగారు భవిషత్తును కాపాడుదాం అని చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.మహిళా శిశు సంక్షేమశాఖ సిద్దిపేట జిల్లా,బాలల పరిరక్షణ విభాగం డి సి పి యు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో దుబ్బాక మండల పరిధిలో గల కమ్యూనిటీ సంబంధించిన వారితో చైల్డ్ మ్యారేజి చైల్డ్ రైట్స్ పై అవగాహన కల్పించాడం జరిగింది. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా ఉండేందుకు కమిటీ వారు సమావేశంలో మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్యవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సంబంధిత అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకుంటే చట్టంరీత్యా పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు చట్టవిరుదమని పిలునిచ్చారు. జీరో 0 నుండి 18 సంవత్సరాలు గల బాల బాలికల యొక్క రక్షణ సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు.స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ బాలల అబ్యూజ్‌బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు.చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారి రాంజీ యువజన నాయకులు మహేష్ రవి యాదగిరి రాజు దేవ రాము రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా కవితా దిలీప్ నామినేషన్ దాఖలు....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



మండలంలోని బెక్కల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మల్లం కవిత దిలీప్ లు బైరాన్ పల్లి లో ఏర్పాటుచేసిన నామినేషన్ దాఖలు స్వీకరణ కేంద్రంలో బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి అంబేద్కర్ స్ఫూర్తితో గ్రామస్తులతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెక్కల్ గ్రామ ప్రజలు తమను ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి ఆదరిస్తే ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవ చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించుటకై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈనెల 17న జరిగే ఓటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

డిసెంబర్ 7, 8, 9, తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం దూలిమిట్ట మండలంలోని జాలపల్లి, దూల్మిట్ట, బైరాన్ పల్లి, బెక్కల్ గ్రామాలలో సిఐటియు మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నది సిఐటియు అని అన్నారు. డిసెంబర్ 7వ తేదీన మెదక్ పట్టణంలో ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభలో



అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్, ఉమ్మడి రాష్ట్ర సిఐటియు పూర్వ ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు, సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో కార్మికరంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో పోరాటాల రూపకల్పన కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు ప్రసాద్, సత్యనారాయణ, కిష్టయ్య, రాజేందర్, రమేష్, రవి, కనకయ్య, బాలయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఆత్మ రక్షణ కరాటే తరగతులు నిర్లక్షం...



### అధికార దుర్వినియోగం చేస్తున్న డి ఈ ఓ...

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఆత్మరక్షణ కరాటే తరగతులు అధికారుల నిర్లక్ష్యం వలన తప్పుదోవ పడుతున్న విషయం అధికార దుర్వినియోగం చేస్తున్న సిద్దిపేట జిల్లా డీ.ఈ.ఓ. శ్రీనివాస్ రెడ్డి, డీ.వై.ఎస్.ఓ. జంగపల్లి వెంకట నర్సయ్య లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ డాక్టర్ ఇ నవీన్ నికోలస్ ఐ ఏ ఎస్ డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష తెలంగాణ హైదరాబాద్ కార్యాలయంలో యువా స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ సీనియర్ కరాటే మాస్టర్లు దేవులపల్లి శ్రీనివాస్ కంటే రాజులు మర్యాదపూర్వకం గా కలిసి ప్రొసిడెంట్ పరంగానేమో సీనియర్ కరాటే మాస్టర్లకు మీటింగ్ పెట్టి నియమించారు.ఈ ప్రొసీడింగ్ లో ఉన్నా కొంత మంది కరాటే మాస్టారు లను తొలగించి డబ్బులు తీసుకొని వారి స్థానంలో వేరే మాస్టర్లను నియమించడం జరిగిందని కాబట్టి వారిని తొలగించి స్థానికంగా ఉన్న కరాటే మాసాలను తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.మాకు న్యాయం చేయాలని కోరారు.స్థానికంగా మాస్టర్ లు ఉన్నప్పటికీ స్థానికేతరా ఇతర జిల్లాల మాస్టారులను నియమించడం సరైంది కాదని అన్నారు.గతంలో నియామకాలు ఎలాగైతే కొనసాగయ్యో అదే పద్ధతిలో నియమకాలు జరపాలని కోరారు.

# చర్చి సమీపంలో వైన్స్ ను తొలగించాలి....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

మద్దూరు మండల కేంద్రంలోని బిలీవర్స్ ఈస్టర్న్ చర్చికి అతి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైన్స్ ను వెంటనే తొలగించాలని పాస్టర్ శాంసన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చర్చికి కేవలం 65 మీటర్ల దూరంలో వైన్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చర్చికి సమీపంలో వైన్స్ ను ఏర్పాటుచేసి చర్చి పవిత్రతతో పాటు క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్చికి సమీపంలో ఉన్న వైన్స్ ను తొలగించాలని లేనిపక్షంలో క్రైస్తవ సమాజం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



మద్దూరు మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో సమగ్ర శిక్షణ అభియాన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా గాగిలాపూర్ పాఠశాల లో చదువుతున్న దివ్యాంగురాలైన బాలిక కుక్కల రవళికి ఎంఈఓ వరదరాజు ట్రై సైకిల్ ను అందజేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ మజార్ అలీ, స్పెషల్ ఎడ్యుకేటర్ రాజశేఖర్, ఐ ఈ ఆర్ పి ఎస్ లక్ష్మణ్, సిఆర్పి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు....

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్.ప్రతినిధి....**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మెదక్ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ఉన్నాయని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిబంధనల ప్రకారం స్క్రూటినీ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సిఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, అదనపు ఎస్పీ మహేందర్,జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన గందే మల్లేశం బుధవారం బైరాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని అవకాశమిస్తే ఐదేండ్లు గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నేడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు తమకు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.




# వికలాంగుల దినోత్సవం వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జడ్పీహెచ్ఎం మృదుల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి ఫిజియోథెరపీ తో పాటు బోధన కూడా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు మెరుగైన విద్య శిక్షణ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రైమరీ హెచ్ఎం లక్ష్మీ, ఉపాధ్యాయురాలు సావిత్రి, ఎంఆర్పి కోఆర్డినేటర్ శైలజ, సిఆర్పి జంగయ్య, ఐఇఆర్టి పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ గురించి తప్పు గా మాట్లాడితే ఊరుకునేది లేదు జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాహుల్ గాంధీ తెలంగాణ ఇస్తేనే.. నీకొక పొలిటికల్ పర్సనాలిటీ వచ్చింది కేటీఆర్ రాష్ట్ర విభజన కాంగ్రెస్ కి నష్టం అని నేను చెప్పినా... నష్టం జరిగినా తెలంగాణ ఇవ్వాలని డిసైడ్ అయ్యాం అని చెప్పాడు రాహుల్ గాంధీ నేను ..సోనియా గాంధీ డిసైడ్ అయ్యాం.. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని రాహుల్ గాంధీ చెప్పారు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. తెలంగాణ ఇస్తున్నాం తెలంగాణ ను రాజకీయ కోణంలో చూడటం లేదన్నారు రాహుల్ గాంధీ అది.. రాహుల్ గాంధీకి ఉన్న విజన్ విజన్ తో కూడుకున్న. నాయకుడు అంటే రాహుల్ గాంధీ విజన్ ఉన్న నాయకుడు రాహుల్ గాంధీ పద్నాలుగేండ్ల కిత్రం తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ యువకులు..ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన రాహుల్ గాంధీ.. విజన్ లేదని విమర్శిస్తవా..? నీకంటూ రాజకీయ విలువలు ఉన్నాయా..? కేటీఆర్ కొంత పద్ధతి లో ఉంటాడు అనుకున్నా... కానీ నోటికి ఏది వస్తె అదే మాట్లాడతావు అని ఇవాళ కనపడింది నేను చట్టసభలకు వచ్చాను అంటే కేసీఆర్ వల్లనే నాకు రాజకీయ విలువలు ఉన్నాయి కాబట్టే గాంధీ భవన్ వేదికగా నేను ఈ విషయం చెప్తున్న నీకు రాజకీయ విలువలు ఉంటే..తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకు రాహుల్ గాంధీ గురించి కేటీఆర్ నువ్వు మాట్లాడటం ఆపకపోతే.. నేను కేసీఆర్ గురించి మాట్లాడతా కెసిఆర్ గురించి అనేక విషయాలు బయట మాట్లాడాల్సి వస్తది రాష్ట్రం ఇచ్చిన రోజు పూల వర్షం కురిసింది రాజకీయంగా నష్టం జరుగుతుంది అని నేను రాహుల్ గాంధీతో అన్నప్పుడు ఫరవాలేదు...రాజకీయంగా నష్టం జరుగుతుంది అని నాకు సోనియా గాంధీకి తెలుసు అయినా ఇచ్చిన మాట..ప్రజల ఆకాంక్షల కోసం తెలంగాణ ఇస్తున్నాం అని రాహుల్ గాంధీ అన్నారురాహుల్ గాంధీ అన్న మాటలకు నేను... జెట్టి కుసుమ కుమార్ సాక్ష్యం అది రాహుల్ గాంధీకి ఉన్న విజన్ ...కమిట్మెంట్ జగ్గారెడ్డి .రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్ పై విజన్ లేదు అని కేటీఆర్ అంటున్నాడు. కేటీఆర్ వయసుకు మించి మాటలు మాట్లాడుతున్నాడురాహుల్ గాంధీ నీ విమర్శించే పర్సనాలిటీ కేటీఆర్ ది కాదు . కేటీఆర్..నువ్వు మాజీ సీఎం కేసీఆర్ కొడుకువి రాజకీయ పోరాటంలో మీరు బెనిఫిట్ పొందారు కానీ...త్యాగాలు చేసిన కుటుంబం కాదు . రాహుల్ గాంధీ కుటుంబం .. ఆస్తులు...ప్రాణ త్యాగాలు చేసింది . మీకు..రాహుల్ గాంధీ కుటుంబానికి ఉన్న తేడా తెలుసుకో . రాహుల్ గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్ కి లేదు . రాహుల్ గాంధీ ఎంత గొప్పోడో చెప్తా . తెలంగాణ విభజన చేయొద్దు అని రాహుల్ గాంధీకి చెప్పిన. మా ప్రజలు అమాయకులు . ఏపీ లీడర్స్ రాజకీయంగా చనిపోతారు అని చెప్పిన . పార్టీ ఔట్ అవుతుంది అని రాహుల్ గాంధీకి చెప్పిన . మీరు తెలంగాణ ఇస్తే అధికారం ఇవ్వరు ప్రజలు అని చెప్పిన . పూలు వేస్తారు కానీ పవర్ రాదని చెప్పిన . నువ్వు సీఎం కొడుకువు అయ్యావు అంటే..రాహుల్ గాంధీ బిక్ష . కేసీఆర్ తెలంగాణ కి సీఎం అయ్యాడు అంటే.. రాహుల్ గాంధీ బిక్ష . ప్రజలు ఎవరైనా సాయం చేస్తే... గుర్తు పెట్టుకుంటారు . తెలంగాణ లో అధికారం రాదు.. ఏపీ లో పార్టీ చనిపోతుంది అంటే కూడా రాహుల్ గాంధీ... తెలంగాణ నిర్ణయం జరిగిపోయింది అని స్పష్టం చేశారు మేము రాజకీయంగా ఆలోచన చేయడం లేదు యువత ఆత్మహత్య లు జరుగుతున్నాయి ప్రజల కోసం నిర్ణయం తీసుకున్నాం... రాజకీయంగా ఏమవుతుంది అని మేం చూడటం లేదు అని రాహుల్ గాంధీ చెప్పాడుకేటీఆర్... నువ్వు లీడర్ ఐతే.. విలువలతో కూడిన రాజకీయ నాయకుడివి ఐతే..మళ్లొక్క సారి రాహుల్ గాంధీ గురించి మాట్లాడకు . రాజకీయాలు ..పవర్ అవసరమే కానీ మాట విలువ ఉండాలి విలువతో కూడిన రాజకీయం ఉండాలి కేటీఆర్..కొంత పద్ధతి తో ఉంటాడు అనుకున్న కానీ రాహుల్ గాంధీ గురించి మాట్లాడే టప్పుడు ఆచి తూచి మాట్లాడాలి



# జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా గీతం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి






**పటాన్ చెరు మేజర్ న్యూస్..**

.హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు. ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు.దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావ వంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత యొక్క ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరఫున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.

# ఎన్నికల ప్రచార ఖర్చులను పకడ్బందీగా నమోదు చేయాలి....

## వ్యయ పరిశీలకుల తనిఖీకి అభ్యర్థులు/వారి ప్రతినిధులు ఆయా తేదీలలో ప్రచార ఖర్చుల పూర్తి రికార్డులతో హాజరు కావాలి

## జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఎన్నికల ప్రచార ఖర్చులను పోటీచేసే అభ్యర్థులు పకడ్బందీగా, స్పష్టంగా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. 2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీ లలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయపరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని తెలిపారు. 5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయ పరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు మాత్రమేనని తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి లేకుండా వినియోగించినట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని చెప్పారు.మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న సంగారెడ్డి, కంది కొండాపూర్ ,సదాశివపేట పటాన్చెరు, గుమ్మడిదల, హత్నూర మండలాలకు సంబంధించి డిసెంబర్ 4 న మొదటి విడత, డిసెంబర్ 6న రెండవ విడత, డిసెంబర్ 9న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఖర్చుల లెక్కలను పరిశీలిస్తారని, ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

**గుమ్మడిదల మేజర్ న్యూస్**



గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి మాజీ వార్డు సభ్యులు కనకరాజు కాంగ్రెస్ పార్టీలో బుధవారం తన అనుచర బృందంతో నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేరినారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి మాజీ వార్డు సభ్యులు కనకరాజు తన అనుచర బృందంతో పార్టీలో చేరినందుకు అభినందనలు తెలిపారు. రోజురోజుకు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్న ఇతర గ్రామాల ప్రజలు, ఎన్నికల నేపథ్యంలో వారికి మంచి ఫ్యూచర్ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డి పల్లి గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిరోజు మందకోడిగా నామినేషన్లు.....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



మండలంలోని మొదటిరోజు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మందకోడిగా సాగింది. కుకునూరుపల్లి మండల పరిధిలోని 14 గ్రామా పంచాయతీలు 120 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా అధికారులు బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. మొదటి రోజున 12 సర్పంచ్ స్థానాలకు 19 వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని అధికారులు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం..

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సాంగనియాదగిరి హాజరయ్యారు. దివ్యాంగ విద్యార్థుల యొక్క హక్కులు, తల్లిదండ్రుల యొక్క బాధ్యతల గురించి చక్కగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.పాఠశాలలో అందించే వివిధ రకాల సదుపాయాలను వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా వీర శైవ సమాజంలో నూతన పదవులు..









**సంగారెడ్డి మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజంలో పదవుల నియామకాలు పూర్తయ్యాయి. సమాజం అభివృద్ధి, కార్యక్రమాల సమన్వయం, సభ్యులతో అనుసంధానం బలోపేతం చేయడానికి కీలక బాధ్యతలు కొన్ని వ్యక్తులకు అప్పగించారు. ఈ సందర్భంగా వెన్న చక్రేశ్వర్, , మరెల్లి అడివప్పలను గౌరవ సలహాదారులుగా నియమించారు. సమాజ కార్యకలాపాలు, సలహాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల్లో వీరి సూచనలు కీలకంగా ఉండనున్నాయి. మీడియా గౌరవ సలహాదారుగా ఉ ల్లి గడ్డల శివకుమార్ నియమిస్తూ ఇక మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి మాడపు శరత్ బాబును మీడియా అధికార ప్రతినిధిగా నియమించారు. జిల్లాలో సమాజ సేవ, కార్యక్రమాలు, అధికారిక సమాచారాన్ని సమయానుసారం ప్రజలకు చేరవేయడంలో ఆయన కీలకపాత్ర పోషించనున్నట్లు తెలిపారు. ఈ పదవులు సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పలపల్లి నర్సింలు ఆధ్వర్యంలో నియమించారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి నాగల్ గిద్ మండల్ ఎర్రబొగుడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ తుకారం కాంగ్రెస్ పార్టీని వీడి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు అలాగే నాగల్ గిద్ద మండలం ఏనక్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలను వదిలి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు చేరిన వారిలో భూమప్ప, బండెప్ప, గౌతం, నాగిరెడ్డి, మల్ రెడ్డి, సద్దాం, నర్సారెడ్డి, శివరాజ్, బసప్ప, గుండప్ప, రాజు మాజీ ఉపసర్పంచ్ గణపతి, భావుసింగ్, మహేష్,మహేష్,కాళప్ప,రాజు,నవీన్,రమేష్,మనోవర్,శివాజీ పటేల్, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఉప సర్పంచ్ తుకారాం,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చేందర్, మాజీ వార్డు సభ్యులు తుకారాం, నాయకులు

రప్ప,రాజు,సంజీవ్,ప్రకాష్,మోహన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# లింగాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నారాయణరెడ్డి నామినేషన్.....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



మండలంలోని లింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మా రెడ్డి నారాయణరెడ్డి బుధవారం దుర్మట్ట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ సేకరణ కేంద్రంలో గ్రామస్తులతో కలిసి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తామ పనిచేస్తానని అన్నారు. ఆదరిస్తే ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని అన్నారు. దీనికి గ్రామ ప్రజలు సహకరించి నేడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు మీ భవిష్యత్తు...



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైనటువంటి అభ్యర్థులను ఎన్నుకొని మీ గ్రామ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలని ప్రగతి ఫౌండేషన్ అధ్యక్షులు అంబదాస్ అన్నారు కుకునూరు పల్లి మండల కేంద్రంలో సెంటెన్స్ హైస్కూల్లో మీ ఓటు మీ భవిష్యత్తు కడపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సరైనటువంటి అభ్యర్థులను ఎన్నుకొని మీ గ్రామ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామ యువత చదువుకొని ఎలాంటి ఉపాధి లేక ఉన్నటువంటి యువతను ఉపాధి కల్పించే విధంగా ఆలోచన ఉన్న నాయకులు రావాలి. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు ఓటుకు నోటు స్వస్తి చెప్పి ఓటర్లను సరియైన మార్గంలో నడవాలి. ఈ కార్యక్రమంలో ప్రగతి కాలేజీ ప్రిన్సిపల్ కే యం చౌదరి సంతోష్ చంటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం....




**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన దివ్యాంగ విద్యార్థులు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఎంఈఓ బచ్చలి సత్తయ్య బహుమతులు ప్రధానం చేశారు. మరియు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురెల్లి శ్రీనివాస్ రెడ్డి అశోక్ భవ్య పంజాల ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ముగిసిన 2వ విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలవ్యాప్తంగా 2వ విడత ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ చివరిరోజు కావడంతో మంగళవారం వివిధ పార్టీల అభ్యర్థులు డప్పుచప్పుళ్ల నడుమ పెద్దలు,యువకులు, నాయకుల నృత్యాలతో కోలాహలంగా ఊరేగింపుగా వచ్చి నామినేషన్ వేయడం జరిగింది,117 మంది సర్పంచ్,431 మంది వార్డ్ మెంబర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు అందులో భాగంగా మొరడ్గ గ్రామ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజి ముదిరాజ్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఎన్నికల అధికారులు తెలిపారు.



# ఐదు గ్రామ పంచాయతీలు సర్పంచ్ లు ఏకగ్రీవం..







**ఉమ్మడి జిల్లా బ్యూరో**

పెద్ద శంకరంపేట మండలంలో మొత్తం 27 పంచాయితీలు ఉండగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ ఉండడంతో ఐదు గ్రామపంచాయతీ లకు సర్పంచులు ఏకగ్రీవమయ్యారు.. నామినేషన్ల చివరి రోజు వరకు నాలుగు గ్రామాలు ఇసుక పాయల తాండ సర్పంచ్ గా దేవసోత్ కవిత.. సంగారెడ్డిపేట సర్పంచిగా పి బాలమణి.. మాడ్ షట్పల్లి గ్రామ సర్పంచ్గా గాజు కుమార్.. గట్టు కింది తాండ సర్పంచ్ గా మనోవత్ రాజు లు ఏకగ్రీవం కాగా.... బుధవారం కొత్తపేట గ్రామానికి తంబి గారి లక్ష్మి సర్పంచ్ గా ఏకగ్రీవమయ్యారు.. బుధవారం కొత్తపేట గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడంతో లక్ష్మి సర్పంచ్ గా ఏకగ్రీవం అయ్యారు..

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



మేజర్ న్యూస్దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఈఓ వెంకటేశం అన్నారు. బుధవారం స్థానిక ఐఈడీ కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ఆందజేశారు. ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరఫీ సేవలు, ఉచిత పరికరాలను, రవాణా సదుపాయం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీశైలం, ఐఈఆర్పీ రాజు, సిబ్బంది సంపత్రెడ్డి, శ్రీనివాస్, నాగలక్ష్మి, సుధారాణి తదితరులున్నారు.

# ఎన్నికల సంఘం నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలి

## సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

పక్కగా నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని, ఎన్నికల సంఘం నియమాలను పాటించాలని సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి బుధవారం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.రామాయంపేట, నార్సింగ్ మండల కేంద్రాల్లోనిఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ కేంద్రం లో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.



# ప్రచార సమయంలో అధికారుల అనుమతి తప్పనిసరి..

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



నిజాంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచార సమయంలో అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలని తహసిల్దార్ శ్రీనివాస్,పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో శాంతి భద్రతలకు అన్ని రాజకీయ పార్టీలు మ ప్రజలు సహకరించాలని, పోలీసుల నుండి ఎన్ఓసి తీసుకోవాలని మండల ప్రజలకు తహసిల్దార్ సూచించారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు.

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



. స్థానిక సంస్థల ఎన్నికలపై సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు.. బుధవారం పెద్దశంకరపేటలో పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్ స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దని సూచించారు .. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేసిన వారి పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు.. ..

# పేటలో శ్రీకాంతాచారి వర్ధంతి..

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



పెద్ద శంకరంపేట స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పేటలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం శ్రీకాంతాచారి వర్ధంతి జరుపుకున్నారు.. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతాచారి అమరుడు అయ్యాడని.. ఆయన సేవల గురించి కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పేట స్వర్ణకార సంఘం బాధ్యులు బాయ్ కాడి నరసింహులు చారి. సంతోష్ కుమార్.. లక్ష్మీకాంత %శీ%.. చంద్రశేఖర్.. రాజు.. మధు స్వామి.. నరసింహ చారి అధిక సంఖ్యలో స్వర్ణకార సంఘం బాధ్యులు యువకులు పాల్గొన్నారు...

# నేడు జిల్లా స్థాయి సైన్స్ పేర్ ,వైజ్ఞానిక ప్రదర్శన ను ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

డిసెంబర్ 4 నుండి 5 వ తేదీ వరకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్ పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్...ఇప్పటి వరకే ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల విద్యార్థులు మాత్రమే హాజరు కావలెను (6 నుండి 10 వ తరగతి) అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపల్స్, ఎస్ ఓ లకు తెలియజేయునది రేపు స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్ పైర్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మరియు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రధాన అంశము: లిఅభివృద్ధి చెందిన మరియు స్వయం సమృద్ధి భారతదేశం కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్ ,టెక్నాలజీ, ఇంజనీరింగ్ గణితంఉప అంశాలు: 1.సుస్థిర వ్యవసాయం. 2.వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్స్ నకు ప్రత్యామ్నాయం 3. హరిత శక్తి (పునరుత్పాదక శక్తి), 4.అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు 5.వినోద భరితమైన గణిత నమూనాలు 6.ఆరోగ్యం మరియు పరిశుభ్రత 7.నీటి సంరక్షణ మరియు నిర్వహణ ... పైన తెలిపిన ప్రధానాంశమునకు అనుగుణంగా ఏడు ఉప అంశాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాల్గొన వచ్చును.టీచర్ ఎగ్జిబిషన్ నందు నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును.బి. ఈడి డి. ఈ డి ట్రయినీ విద్యార్థులు కూడా నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును.వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అనే అంశం తో సెమినార్. కూడానిర్వహించబడుతుందిజూనియర్ విభాగం (6,7 8 వ తరగతులు) గాను మరియు సీనియర్ విభాగం గాను (9,10,వ తరగతులు) పరిగణిస్తారు.జిల్లా స్థాయి ఇన్స్ పైర్ ప్రదర్శన (2024-25) ను కూడా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన తో పాటు నిర్వహించబడును. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ఇప్పటివరకు సుమారు 400 ఎగ్జిబిట్స్, అదేవిధంగా గత సంవత్సరం జిల్లా లోని వివిధ పాఠశాలల 54 మంది ఇన్స్ పైర్ అవార్డ్ కు ఎంపికైన విద్యార్థులు వారి ప్రాజెక్టులను జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన లో పాల్గొనే విధంగా చూడగలరు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు గైడ్ టీచర్లకు తెలియజేయునది.. ఏమనగా ఒక ప్రాజెక్టుకు ఒక విద్యార్థి మాత్రమే హాజరు కావలెను 4 తేదీన ఉదయం 8 గంటల నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించబడుతుందని జిల్లా విద్యాధికారి విజయ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తెలియజేశారు 5 తేదీన సాయంత్రం 4 గంటల నుండి విజేతలకు బహుమతులు అందజేయబడతాయని వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి స్థానం పొందిన వారు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు పాల్గొంటారని తెలియజేశారు. వీరితోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మరియు కన్వీనర్లు కో కన్వీనర్లు సభ్యులు ఉన్నారు.

# పక్కాగా నామినేషన్ల ప్రక్రియ.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**





పక్కగా నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని, ఎన్నికల సంఘం నియమాలను పాటించాలని సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ బుధవారం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.రామాయంపేట, నార్సింగ్ మండల కేంద్రాల్లోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.నామినేషన్ కేంద్రం లో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు

## డిసిసిబి బ్యాంకు సిబ్బందికి, ధన్యవాదములు తెలిపిన, ఖాతాదారులు.

**వట్టుపల్లి ,సూర్యా మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో గల జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో తేదీ 01 -12 -25 నుండి 02 -12- 25 తేదీలలో, కేవలం రెండు రోజులలో 120 నుండి 150 కొత్త అకౌంట్లు ఓపెన్ అయినట్లు బ్యాంకు మేనేజర్ జి శ్రీలత తెలిపినారు .స్థానిక సంస్థల ఎన్నికల సందర్భమున ,ఎన్నికల కమిషనర్ నిబంధనల ప్రకారము, సర్పంచ్ అభ్యర్థి, వార్డు మెంబర్ తప్పనిసరి జీరో అకౌంట్ కలిగి ఉండాలి. ఆదివారం సెలవు కావడం చేత, సోమ, మంగళ రెండు రోజులలో బ్యాంకు పనులు చేస్తూ, సుమారు 150 అకౌంట్లు ,తక్కువ సమయంలో ఎక్కువ అకౌంట్లు, ఖాతాదారులకు అందించినందుకు, ప్రజలు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపినారు. మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ! ఓపికతో ఖాతాదారులకు రాత్రి 9 గంటల వరకు బ్యాంకు సేవలు అందించినందుకు సిబ్బందికి, సహాయ సహకారాలు అందించిన ఖాతాదారులకు, మేనేజర్ శ్రీలత ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, క్యాషియర్ మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.




## కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మూడో విడత ఎన్నికల సందర్భంగా న్యాల్కల్ తో పాటు ఆయా క్లస్టర్ల పరిధిలో నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా పరిష్కరించుకోవాలని ఎంపీవో సౌజన్య సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన న్యాల్కల్ తో పాటు ఆయా రైతు వేదికలు వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటల లోపు అభ్యర్థులందరూ టోకెన్ తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని అభ్యర్థులందరూ గమనించాలన్నారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ కు చెందిన సుశీల్ కుమార్ శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో సుశీల శర్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పాండు, తదితరులు పాల్గొన్నారు.